జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్‌ను

ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 19, ప్రభాతవార్త నెల్లూరు నగరానికి గురువారం విచ్చేసిన జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యకి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఆత్మీయ స్వాగతం పలికిన గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు జిల్లాలో గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమావేశమైన నిర్వహించారు.

గిరిజనులు, ఆదివాసీల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం

జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 19, ప్రభాతవార్త గిరిజనులు, ఆదివాసీల సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య స్పష్టం చేశారు. ఈ దిశగా దేశవ్యాప్తంగా పర్యటిస్తూ గిరిజనుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి అభ్యున్నతికి అవసరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరు నగరానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్‌కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, ఎస్పీ డా. అజితా వెజండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు కూడా ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో గిరిజనులకు అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. యానాదుల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టి కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ మాట్లాడుతూ గిరిజనులకు విద్య, ఆరోగ్యం రంగాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు ఏకలవ్య విద్యాలయాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు చెప్పారు. గిరిజన సమస్యలను ఒకే ఈమెయిల్ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ నెలలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన గిరిజన సమస్యలు, బడ్జెట్ వినియోగంపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. నెల్లూరులో జరిగిన సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సంస్థల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి అంశాన్ని కూడా చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జిల్లాలో గిరిజనుల అభ్యున్నతికి అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ ఫలాలు వారికి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్ పాల్గొని గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డుల జారీ, ఇళ్ల స్థలాలు, గృహాల మంజూరు, విద్యా అవకాశాల మెరుగుదల వంటి అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గిరిజన సంఘాల నాయకుల నుండి పలు వినతులను కమిషన్ చైర్మన్ స్వీకరించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ అధికారులు శ్రీనివాసరావు, సుజాత, పలువురు జిల్లా స్థాయి అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎన్నికల ముందు చేసిన ప్రతి హామీ అమలు చేసాం
అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లోనే 6 లక్షలు28 వేల 347 ఉద్యోగాలు
జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన కాదు, నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ఒక భరోసా
మానవతా దృక్పథంతో ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే CMRF ద్వారా అనారోగ్య బాధితులకు 8 కోట్లు ఆర్థిక సహాయం
కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, మార్చి 19, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వ 20 నెలల పరిపాలనను అభివృద్ధి సంక్షేమాలకు చిరునామాగా అభివర్ణించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది కానుకగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లోనే 6 లక్షలు28 వేల 347 ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. రానున్న రోజులలో రాష్ట్రంలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని తద్వారా 25 లక్షల ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకార భరోసాఅన్నదాత సుఖీభవ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని కొనియాడారు. మానవతా దృక్పథంతో ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే CMRF ద్వారా అనారోగ్య బాధితులకు 8 కోట్లు ఆర్థిక సహాయం చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సామర్థం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే ఉందని ఆమె కూటమి ప్రభుత్వ పాలను ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేయడమే కాకుండా మరోసారి డీఎస్సీ ద్వారా 3 వేల జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం చేస్తున్న ప్రయత్నాలను ఆమె వివరించారు. పరిపాలనలో అతి కీలకమైన గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1 వెయ్యి మంది పోలీస్ కానిస్టేబుల్, 400 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం నిరుద్యోగ యువత పాలిట ఆశా కిరణం లాంటిదని ఆమె ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించారు. జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదని అది నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ఒక భరోసా అన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం ఆచరణలో అమలు చేసిందని కొనియాడారు.

సేవ చేసేందుకే వేమిరెడ్డి దంపతులు రాజకీయాలలోకి వచ్చారు

డాక్టర్ అర్జున్‌రెడ్డి

బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా దామరమడుగులో శ్రీపరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయుడు డాక్టర్ అర్జున్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 8 వందల మంది ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణి చేశారు. 300 వందల మంది పారిశుద్ధ్య కార్మికులకు,ఆశా,అంగన్‌వాడీ వర్కర్లకు, వితంతువులు మరియు చిరు వ్యాపారులకు పండుగా సందర్భంగా కొత్త బట్టలు అందజేశారు. పెనుబల్లి పంచాయితీకి చెందిన మదన్ కుటుంబ సభ్యులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 3 లక్షల 65 వేల రూపాయాలు ఎల్ఒసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్‌రెడ్డి మాట్లాడుతు వేమిరెడ్డి దంపతులు సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చారని అన్నారు. అర్జున్‌రెడ్డి అందర్ని ఆప్యాయతగా పలకరిస్తు ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. నెల్లూరులో కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న పెనుబల్లి పంచాయితీకి చెందిన మదన్ కుటుంబ సభ్యులకు సిఎం సహాయనిధి 3 లక్షల 65 వేలు రూపాయాలు ఎల్ఒసి చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసు, రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, శేషయ్య, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు పెద్దఎత్తున బోజనాలు అందజేశారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక ఉగాది

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- నెల్లూరు కలెక్టరేట్లో ఘనంగా పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 19, ప్రభాతవార్త: ఉగాది అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మన సంప్రదాయాల సుగంధాన్ని, మన సంస్కృతికి ఉన్న గొప్పతనాన్ని ప్రతిబింబించే పవిత్రమైన వేడుక అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో తెలుగుదనం ఉట్టిపడేలా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ పంచాంగ శ్రవణకర్త ఆలూరి శిరోమణి శర్మ పరాభవ ఉగాది నామ సంవత్సర పంచాంగాన్ని వినిపించారు. ఉగాదిని పురస్కరించుకుని దేవాదాయక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులను కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కవులను, కళాకారులను, వివిధ రంగాల ప్రముఖులను గౌరవిస్తూ, ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనం, ఎస్పీ బాలసుబ్రమణ్యం సంగీత కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ

ఉగాది కొత్త ప్రారంభాలకు సంకేతమని, పంచాంగ శ్రవణం భవిష్యత్తుపై ఆశలను నింపుతుందని తెలిపారు. ఉగాది పచ్చడి మనకు సమతుల్య జీవన విధానాన్ని నేర్పుతుందని అన్నారు. గత సంవత్సరం జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని, ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ సంవత్సరం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాల నివారణ, ప్రతి ఒక్కరికీ విద్య అందేలా కృషి చేయడం, మత్తు పదార్థాల నిర్మూలన వంటి సామాజిక అంశాల్లో ప్రజలందరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, ఆర్డీవో అనూష, మెప్మా పీడీ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను ఆదుకోండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, మార్చి 18, ప్రభాతవార్త : జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వినతిగిరిజన యువతకు ఉపాధి కల్పించేలా NSTFDC ద్వారా 200 యూనిట్ల రుణాలను మంజూరు చేయాలిచేపల వేట చేసుకునేందుకు వీలుగా బోట్లు, నెట్లు రవాణా వాహనాలను అందించాలి. కొడవలూరు మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభ్యర్థనకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్య సానుకూల స్పందన.గిరిజన సామాజిక వర్గాల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్య నెల్లూరు పర్యటన సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గిరిజనుల స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్య ని కలిసి గిరిజన సమస్యలపై ప్రత్యేక మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజనుల స్థితిగతులను వివరిస్తూ నెల్లూరు జిల్లాలో సుమారు 2.25 లక్షల మంది ఎస్టీ జనాభా ఉండగా అందులో దాదాపు 45 వేల మంది కేవలం కోవూరు నియోజకవర్గంలోనే నివసిస్తున్నారని పేర్కొన్నారు. అత్యధిక శాతం గిరిజనులు చేపల వేటపై ఆధారపడటంతో పాటు, సరైన పని దొరకని సమయంలో కూలి పనులకు వెళ్తూ స్థిరమైన ఆదాయం లేక దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రామాణికమైన కనీస ఆధార్ కార్డ్ సైతం లేని పరిస్థితిని ఆమె వివరించారు. చదువుకునే గిరిజన బిడ్డలు తల్లికి వందనం ఇలాంటి సంక్షేమ పథకాలు అందుకోలేని ధన్యం చూసి దాదాపు 600 కుటుంబాలకు జిల్లా అధికారుల సహకారంతో ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ఆమె సందర్భంగా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్య కి తెలిపారు. గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తక్షణమే ఐదు కీలక అంశాలపై దృష్టి సారించాలని ఆమె కోరారు. ముఖ్యంగా, గిరిజన యువతకు ఉపాధి కల్పించేలా NSTFDC ద్వారా 200 యూనిట్ల రుణాలను మంజూరు చేయాలని, వారి సామాజిక అవసరాల కోసం 43 కమ్యూనిటీ హాల్స్ విద్యార్థుల కోసం రెండు అత్యాధునిక రీడింగ్ రూములను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, జలవనరులపై ఆధారపడి బతుకుతున్న ఇన్లాండ్ వాటర్ వేస్ వారి ద్వారా గిరిజనులకు చేపలు పట్ట చేసుకునేందుకు బోట్లు, నెట్లు మోపెడ్స్ లాంటి రవాణా వాహనాలను అందించి ఆదుకోవాలని కోరారు. కొడవలూరు మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలోమౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, తద్వారా గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విన్నవించారు. నిరుపేద గిరిజనుల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని గిరిజనల సమస్యల గురించి జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్య దృష్టికి తెచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాటు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించిన సమస్యల పట్ల జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్య సానుకూలంగా స్పందించారు.

జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో ఉగాది వేడుకలు

పంచాంగ శ్రవణం

బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో లక్షకుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి నెల్లూరుకి చెందిన దువ్వూరు వెంకటేష్‌రెడ్డి, పద్మావతి లు వ్యవహరించారు. బుత్విక్కులు మంత్రోచ్చరణ నడుమ లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

కావలి నూతన ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన ఎలీషా

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : కావలి రెవెన్యూ డివిజనల్ అధికారిగా డి.ఎలిషా గురువారం నూతన బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈయన అమరావతి సిఆర్‌డిఏ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసి ఇక్కడికి రావడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లను, జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లలను మర్యాద పూర్వకంగా కలసి వారికి పూలమొక్కను అందజేయడం జరిగింది.

కండలేరులో 48.740 టీయంసీల నీటిమట్టం

రాపూరు, మార్చి 19 ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి 48.740 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 255 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1940 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2395 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

నిఘా పెంచి నేరాలు నియంత్రిస్తాం

- మంత్రి నారాయణ
- నగరంలో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన
- అధికారులకు డెడ్‌లైన్ ఫిక్స్
- జూన్ 12 కల్లా గ్రీన్ సిటీగా మార్పు
- సింగపూర్ తరహాలో నెల్లూరు అభివృద్ధి
- ముంపు ముప్పు లేని నెల్లూరు కోసం 15 కాలువల ఆధునీకరణ
- స్పెషల్ ఫోకస్ పెట్టిన మంత్రి
- సిటీలో 50 వేల మొక్కలు నాటడమే ధ్యేయం
- 1300 సీసీ కెమెరాలతో నగరంలో నిఘా
- క్రైమ్ రేట్ తగ్గించడమే లక్ష్యం
- నెల్లూరు రూపురేఖలు మారుస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం ప్రశాంతమైన నెల్లూరులో గత పాలకులు అశాంతి నెలకొల్పి వెళ్లారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆరోపించారు వైఎస్సార్‌సీపీ పాలనలో పెరిగిన క్రైమ్ రేట్‌కు కళ్లెం వేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నాఉ. 1300 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి నేరనియంత్రణ చేస్తామన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా గురువరం మూలపేట అంకమ్మ తల్లిని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దర్శించుకున్నాఉ. స్తానిక మిత్రమండలి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం నగర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. వెంకన్న కాలువ, ఎల్లికాలువ, రామిరెడ్డి, రేవులపాటి కెనాల్ ఆదునీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ

జూన్ 12 కల్లా నెల్లూరును ఒక అద్భుతమైన గ్రీన్ సిటీగా మారుస్తామన్నారు. సీఎం చంద్రబాబునాయుడి మార్గదర్శకత్వంలో సింగపూర్, సౌత్ కొరియా తరహా అభివృద్ధిని ఇక్కడ అమలు చేస్తూ 50 వేల చెట్ల లక్ష్యంతో ప్రతి ఐదు మీటర్లకు ఒక మొక్కను నాటుతూ పచ్చ దనానికి కేరాఫ్ అడ్రస్‌గా నగరాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. ముంపు ముప్పును శాశ్వతంగా తొలగించేలా 15 కాలువల పనులను వేగవంతం చేయడమే కాకుండా, దుమ్ము లేని నగరంగా మార్చేందుకు స్పెషల్ డ్రైవ్స్ చేపట్టామన్నారు. ప్రజల భద్రత కోసం 1300 సీసీ కెమెరాలతో నగరాన్ని నిఘా నీడలోకి తెస్తూ, గత ప్రభుత్వ పాలనతో పెరిగిన క్రైమ్ రేటును ఉక్కు పాదంతో అణిచివేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కొళాయితో పాటు అండర్ గ్రౌండ్ డ్రేనేజీ పూర్తి చేసి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి నెల్లూరును ఆదర్శ నగరంగా నిలబెట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కరిముల్లా, టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్, మనోహర్, మొయినుద్దిన్, కాలేషా, అంకమ్మ, ఆలయ మిత్రమండలి చైర్మన్ కొర్రా లోహిత్, ఎర్రంశెట్టి సుధీర్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు పేదల కంటి వెలుగు.. నారాయణ నేత్ర జ్యోతి భరోసా

- పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితం.. మంత్రి నారాయణ కుటుంబం ఉదారత
- పేదల ఏరియాల్లో 12 రోజులుగా ఉచిత వైద్య శిబిరాలు.. 1316 మందికి పరీక్షలు
- రెండేళ్లలో 48 వేల మందికి కంటి పరీక్షలే లక్ష్యం మంత్రి నారాయణ
- ముగిసిన తొలి విడత కంటి అద్దాల పంపిణీ లబ్దిదారులకు అండగా నారాయణ కుటుంబం

నెల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని పేదల ఏరియాల్లో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని మంత్రి నారాయణ కుటుంబం ఉచితంగా అందిస్తోంది. ఇప్పటి వరకు 12 చోట్ల నిర్వహించిన శిబిరాల్లో 1316 మందికి పరీక్షలు చేయగా, 716 మందికి కంటి అద్దాలు అవసమని గుర్తించారు. ఇందులో భాగంగా తొలి విడతలో 230 మందికి మంత్రి నారాయణ, ఆయన కుమార్తె పరిణి, అల్లుడు గంటా రవితేజ ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. రాబోయే రెండేళ్లలో నగరంలో 48 వేల మందికి పరీక్షలు నిర్వహించడమే లక్ష్యమని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసి, సొంత వాహనాల్లోనే ఇంటికి చేర్చుతామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, సంక్రాంతి కళ్యాణ్, లెక్కల వెంకారెడ్డి, విజయమ్మ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి

గిరిజనుల దుర్భర పరిస్థితులు

గిరిజనుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేయాలని కోరిన
సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆంతర్ సింగ్ ఆర్యను జిల్లా పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సోమిరెడ్డి చల్లా యానాదుల దుస్థితిని ప్రత్యక్షంగా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన చంద్రమోహన్ రెడ్డి జిల్లా జనాభాలో 16 శాతం మంది గిరిజనులు ఉన్నారని, వారు కనీసం ఆధార్ కార్డులకు కూడా నోచుకోని పరిస్థితిలో ఉన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో వారి కోసం ప్రత్యేక గ్రీవన్స్ నిర్వహించి 3 వేల మందికి ఆధార్ కార్డులు ఇప్పించామని వెల్లడి సర్వేపల్లిలో చేపట్టిన ఈ స్పెషల్ గ్రీవన్స్ స్ఫూర్తితో అప్పటి కలెక్టర్ ఆనంద్ జిల్లా వ్యాప్తంగానూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి 11 వేల మందికి ఆధార్ కార్డులు వచ్చేలా చర్యలు చేపట్టారని తెలిపిన సోమిరెడ్డి తీవ్ర దుర్భర పరిస్థితుల్లో ఉన్న గిరిజనుల జీవితాల్లో మార్పు తేవడానికి సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టామని, 11 గిరిజన కాలనీలను పామాయిల్ కంపెనీలకు, టీపీ గూడూరు మండలం మల్లికార్జున పురంలో 280

రచ్చ బండను ఢీకున్న బైకు ఇద్దరు యువకులు మృతి

ఉగాది పండుగ రోజునే విషాదం

చేజర్ల మార్చి 19 ప్రభాతవార్త : ఉగాది అంటే కొత్త ఆశాలు.. కొత్త ప్రారంభాలు... ఆనందాలు గుర్తుకొస్తాయి. కాని చేజర్ల మండలం చిత్తలూరు గ్రామంలో గురువారం ఉగాది పండుగ దుఃఖాన్ని మిగిల్చింది. గతరాత్రి రచ్చబండను ఢీకున్న మోటార్ బైకు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామం మొత్తాన్ని విషాదం ఆవరించింది. పొదలకూరు నుండి స్వగ్రామం అయిన చిత్తలూరుకి వెళుతున్న సిద్ది హరీష్ (29), సిద్ది మురళీ (27)లు బైకుపై ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఇంటికి చేరి కుటుంబసభ్యులతో పండుగా జరుపుకోవాలని ఆశగా బయలు దేరిని వారు తమ ఇండ్లకు చేరే కొన్నే క్షణాల ముందు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదంలో ముంచింది. పండుగకు ఆనందంగా ఉండాల్సిన ఇల్లు ఒక్కసారిగా రోదనలతో మారు మ్రోగి పోయాయి. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు తమ పిల్లల్ని కోల్పోయిన బాధతో విలపిస్తున్నారు. పండుగ రోజు ఇలా జరగడం చాలా దురదృష్టకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేజర్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూల్ డ్రింక్స్ లారీ బోల్తా

- కూల్ డ్రింక్స్ కోసం ఎగబడ్డ స్థానికులు

నెల్లూరు క్రైం, మార్చి 19, ప్రభాతవార్త: కూల్ డ్రింక్స్ లోడుతో వెళ్తున్న ఒక లారీ ప్రమాదవశాత్తు బుజబుజ నెల్లూరు వద్ద గురువారం బోల్తా పడింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. కాళహస్తి నుండి బుచ్చిరెడ్డిపాలెంకు శీతల పానీయాల లోడుతో వెళ్తున్న ఒక లారీ నగర శివారులలోని భుజబుజ నెల్లూరు సమీపానికి వచ్చేసరికి ఎదురుగా ఉన్న వరి కోత మిషన్‌ను తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించగా స్పీడ్ బ్రేకర్ ఎదురు కావడంతో లారీ అదుపుతప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్‌కు, సహాయకుడికి స్వల్ప గాయాలైనాయి. లారీ బోల్తాపడడంతో లారీలోని కూల్ డ్రింక్స్ అన్నీ జాతీయ రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో లారీ చుట్టూ జనం గుమికూడి శీతల పానీయాల ట్రేలను తీసుకెళ్లేందుకు ఎగబడ్డారు. ప్రమాదంలో గాయపడిన డ్రైవర్, క్లీనర్‌ను పట్టించుకునే వారు లేకపోవడం విచారకరం. సౌత్ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నెల్లూరు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన పొంగూరు షరిణి

నెల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం : పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూఉ షరిణి నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ బాబు గిరిజన కాలనీ, కోదండ రామాపురం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాలు, ఉస్మాన్ సాహెబ్ పేట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పొంగూరు షరిణి మాట్లాడుతూ నెల్లూరు తమకు కేవలం ఒక నగరం కాదని, అది తమ గుండె చ్పుడు అని, తల్పగిరి రంగనాధుని సాక్షిగా ప్రతి ఇంట్లో సుఖశాంతులు నిండాలని ఆకాంక్షించారు. తన తండ్రి నారాయణ అహర్నిశలు శ్రమిస్తోంది నెల్లూరును రాష్ట్రంలోనే నెంబర్ వన్ మోడల్ సిటీగా మార్చడానికేనని, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనలో అభివృద్ధి రాకెట్ వేగంతో సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉగాది పచ్చడిలాగే జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించి ధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిస్తూ, మహిళా సాధికారిత కోసం తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని, అందరూ కలిసికట్టుగా నెల్లూరు జెండాను రాష్ట్రం గర్వపడేలా ఎగురవేద్దామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి తిరుమల నాయుడు, పార్టీ నాయకులు మాలకొండయ్య నాయుడు, జయరామయ్య, మల్లిఖార్జున నాయుడు, గురుప్రసాద్, బుజ్జయ్య నాయుడు, రవి, ప్రసాద్, కృష్ణ స్థానిక టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొంతి రెడ్డి దాతృత్వం

ఉదయగిరి, మార్చి 19, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని దుత్తలూరు మండలం వెంకటమ్మ పేట ఆంజనేయస్వామి గుడికి దొంతిరెడ్డి సీతా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన షెడ్డు నిర్మించి ఉగాది పర్వదిన సందర్భంగా గురువారం ప్రారంబించారు. అనంతరం దొంతిరెడ్డి సీతారెడ్డి వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆవరణలో వారి తల్లిదండ్రులకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటం పేటలోని ఎంపీయుపీ పాఠశాలలోని విద్యార్థులకు అందరికి పెన్నులు అందజేశారు. విద్యార్థుల్లో పలు రకాల పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి ప్రత్యేక బహుమతులుగా జ్ఞాపికలు జామెంట్రీ బాక్సులు అందజేశారు. ్పతి ఉగాదికి వారి ట్రస్టు తరుపున గుడికి బడికి ఏదో ఒక ధార్మిక కార్యక్రమం చేయటం ట్రస్ట్‌డైరక్టర్ దొంతి రెడ్డి భాస్కర్‌రెడ్డి ఆనవాయితీగా పెట్టుకున్నారు. గత ఏడాది భక్తుల కోసం ప్రయాణికుల కోసం కూలింగ్ వాటర్ ప్లాంట్ నిర్మించిన వీరు ఈ ఏడారి భక్తుల సౌకర్యార్థం సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో ఒక అధునాతన షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటామని వెంకటంపేట గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపేందుకు సిద్ధపడాలని మా ఊరు మన బడి అన్న నినాదంతో మన బడిని బతికించుకుందామని ట్రస్టు నిర్వాహకులు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం ఖాజా పీర్, ఉమర్ బాబు, ఉమర్ బాబు, రామకృష్ణారెడ్డి, మాధవ రాజు, ఖాజా పీర్ వరలక్ష్మీ, దుర్గ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండా శ్రీకాంత్ రెడ్డి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే

బిట్రగుంట మార్చి 19 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన కొండా శ్రీకాంత్ రెడ్డి(55) అనారోగ్య కారణాలవల్ల గురువారం మృతి చెందడంతో ఆయన పార్థివ దేహాన్ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. చిన్న వయసులోనే అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం తనకెంతో బాధ కలిగించిందని వారి కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ ఎం.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్ సుదీర్ బాబు పార్టీ నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్లని కలిసిన మేకపాటి

నెల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త -వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావుని విజయ వాడలోని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభా కాంక్షలు తెలియజేసిన నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి.

పెళ్ళి కానుక కింద నగదు అందజేసిన చారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వర్‌రెడ్డి

చేజర్ల మార్చి 19ప్రభాతవార్త : చేజర్ల మండలం మడపల్లి గ్రామంలో శుక్రవారం వివాహం చేసుకో బోతున్న ఒ గిరిజన జంటకు పెళ్ళి కానుక కింద ఆత్మకూరుకి చెందిన చారిటబుల్ ట్రస్టు అదినేత కంచి పరమే శ్వర్‌రెడ్డి ఉగాది సందర్భాన్ని పురస్క రించుకొని గురువారం సాయింత్రం పదివేల రూపాయాలు నగదును, దుస్తులను అందజేశారు. మడపల్లి గ్రామం ఎస్‌టి కాలనీ కి చెందిన దనం శివా, మల్లిక లక్ష్మీ ప్రసన్నలు వివాహం చేసుకోనున్నారు. వీరిని ఆయన ఆశీర్వదించి నగదు దుస్తులు అంద జేశారు. అనంతరం పరమేశ్ వ్‌రెడ్డి మాట్లాడుతు ఆత్మ కూరు నియోజకర్గంలో గిరిజనులు ఎవ్వరైనా పెళ్లి చేసుకుంటే ముందుగా తనకు తెలిపితే పెళ్ళి కానుకను అందజేస్తానన్నారు.తమ సంస్థ ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో గత మూడు సంవత్సరాల నుండి నిత్య అన్నదానం చేస్తుదని తెలిపారు.అలాగే పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాదిం చిన వారికి నగదు ప్రోత్స్రహం అందజేస్తున్నట్లు తెలిపారు.ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన కుటు ంబాల కు పది వేల రూపాయాలు నగదు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మంది పేదలకు సహాయ సహకారాలు అందజేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెసి సీనియర్ నాయ కుడు కుడు ముల సుధాకర్‌రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, ఇఎంసి జగ్గారెడ్డి,కుండా శివా రెడ్డి, తెలుగు దేశం పార్టీనాయకులు సుదాకర్‌రెడ్డి,హరీష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు . చారిటబుల్ ట్రస్టు ప్రతిని దులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

కన్నులపండువగా నాగవరపమ్మకు వేడుకలు

-108 మంది మహిళలకు ఉగాది సారె పంపిణీ

కోవూరు, మార్చి 19 ప్రభాత వార్త : కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ నాగవ రపమ్మ దేవస్థానంలో గురు వారం ఉగాది పర్వదినం సందర్భంగా అమ్మవారికి 16 లక్ష్మీ ప్రతిమలతో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బ రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పర్వదినాన్ని పుర స్కరించుకుని ప్రాత: కాలమునే అమ్మవారికి అభిషేకం, పూలంగి సేవను కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం రాజారావు కుటుంబ సభ్యుల సహకారంతో 108 మంది మహిళలకు ఉగాది సారెను పంపిణీ చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆల్ ఇండియా గేటు ర్యాంకులో 22వ స్థానం సాధించిన నాగలవరం విద్యార్థిని

బిట్రగుంట మార్చి 19 ప్రభాతవార్త బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన కాంద్ర శ్రీనివాసులు నాయుడు లక్షీ మ్మ ప్రసన్న దంపతుల మొదటి కుమార్తె అయిన స్వాత్విక గురువారం విడుదల చేసిన ఆల్ ఇండియా ఎంటెక్ గేట్ పరీక్షలో 22వ స్థానాన్ని పొందింది. పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాత్విక ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం పూర్తి చేసి చిన్నప్పటినుండి తన ప్రతిభను చాటుకుంది. ఇడుపులపాయలో ట్రిబుల్ ఐటీ చదువుతూ ఆల్ ఇండియా గేటు పరీక్షకు హాజరై జాతీయస్థాయిలో 22వ ర్యాంకు సాధించడం పట్ల వాళ్ల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు కూడా సాత్వికను అభినందించారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనే సామెతను రుజువు చేసిన సాత్వికకు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుంటే గ్రామీణ స్థాయిలో కూడా ఆణిముత్యం లాంటి విద్యార్థులు ఉన్నత విద్యకు అర్హులవుతారని నా నుండి రుజువు చేశారు.

ఘనంగా పోలేరమ్మకు పూజలు

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్ మొదటి వీధిలో పోలేరమ్మ కాలనీలో వెలసి ఉన్న పోలేరమ్మ తల్లికి ఉగాది పర్వదినం సందర్భంగా పారిశుధ్య కార్మికులు, కాలనీ వాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, మండల టీడీపీ పట్టణాధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సాయిరెడ్డి, మహేష్, పారిశుధ్య కార్మికుల మేస్త్రీ తిరుపతయ్య, కిరణ్, తదితరులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా ఈ ప్రాంతంలో ఇంతా మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా పల్లకి సేవ

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. అనంతరం స్వామివారికి నాగవల్లిపత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా కలికి సత్యనారాయణరెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు. **- ఆకట్టుకున్న నృత్యాలు** ఆలయ ప్రాంగణంలో ఉగాది పర్వదినం సందర్భంగా చిన్నారులు చేసిన పలు నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాటలకు లయబద్ధంగా ఈ చిన్నారులు చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరినీ అలరింపజేశాయి.

రంగనాధుని ఆలయంలో ప్రసాద వితరణ

నెల్లూరు,మార్చి19 ప్రభాతవార్త విద్య : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నగరంలోని స్థానిక రంగనాయకులపేటలో వెలసి యున్న శ్రీ తల్పగిరి రంగనాధుని ఆలయంలో జైశ్రీరామ హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు పాదర్తి బాలాజీ మాట్లాడుతు గత 12 సంవత్సరాలుగా తమ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్విరామంగా ఈ ప్రసాద వితన చేపడుతున్నామన్నారు. ఈ ఏడాది భక్తులకు ప్రసాదంతో పాటూ 1000వెంకటేశ్వరస్వామి వారి కాయిన్స్‌ని కూడా అందజేశామని పేర్కొన్నారు. ఇందుకోసం తమకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా ఉగాది పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించితరించారు.

జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఛైర్మన్‌కు స్వాగతం పలికిన ఎస్పీ

నెల్లూరు క్రైమ్, మార్చి 19, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఛైర్మన్ అంతర్ సింగ్ ఆర్యాకి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తదితరులు పాల్గొన్నారు.

ఈపూరు - మిట్టపాళెం దళితులకు ఉగాది కానుక

ముత్తుకూరు, మార్చి 19, ప్రభాతవార్త ఈపూరు - మిట్ట పాళెం దళితులకు ఉగాది కానుక గా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపి ఇస్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జడ్. శివప్రసాద్‌లు 14 మంది రైతులకు రూ.26.95 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ చేసారు. గురువారం ఉగాది సందర్భంగా నెల్లూరు వేదాయపాలెం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2022లో వీరికి చెందిన 33 ఎకరాల భూములను ఏపీఐఐసీ ద్వారా సంతోషిమాత కంపెనీకి విక్రయం చేసారన్నారు. అప్పటి ప్రభుత్వం ఎకరాకు కేవలం రూ.9 లక్షలే ధర నిర్ణయించి రూ.2.97 కోట్లు కట్టించుకున్నారన్నారు. గతంలోనే ఈ భూములకు సంబంధించి ఒక్కొక్కరు 77 సెంట్లకు అసైన్మెంట్ పట్టాలు ఈపూరు మిట్టపాళెం దళిత రైతులుపొందారు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ విషయం తెలుసుకుని దళితులకు న్యాయం చేసే ప్రయత్నం చేసామన్నారు. సంతోషిమాతకు 33 ఎకరాల భూమి అవసరం లేదని, 11 ఎకరాలు తాము తీసుకునేందుకు సిద్ధమని గోకుల్ కంపెనీ ముందుకొచ్చారన్నారు. రూ.9 లక్షలకు కాకుండా మార్కెట్ వాల్యూకు అనుగుణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పగించాలని అధికారులకు సోమిరెడ్డి సూచించారు. ఏపీఐఐసీ సర్వీసు చార్జీలు, చెట్లు, కట్టడాలకు ఇచ్చే పరిహారంతో కలిపి ఎకరాకు రూ.42 లక్షలు అధికారులు లెక్క కట్టారన్నారు. అందులో భాగంగా ఏపీఐఐసీ సర్వీసు చార్జీలు, చెట్లు, కట్టడాల పరిహారం పోను ఎకరాకు రూ.35 లక్షల చొప్పున, ఒక్కో రైతుకు 77 సెంట్లకు గాను రూ.26.95 లక్షల చెల్లిస్తున్నారన్నారు. చెట్లు, కట్టడాలు లేకపోయినప్పటికీ వాటికి సంబంధించి కంపెనీలు చెల్లించిన రూ.2 లక్షలను కూడా రైతులకే అందించేలా చూడాలని అధికారులకు సోమిరెడ్డి సూచించారు.

రాష్ట్రమంతా పరిశ్రమల ఏర్పాటుకు భూముల ధరలు తగ్గించి ప్రోత్స హిస్తుంటే, ఇక్కడ ఎక్కువ అడుగుతున్నారని కంపెనీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేసినా మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పానన్నారు. నిత్యంపై రోడ్లపై నోరు పారేసుకుంటూ అడ్డంగా మాట్లాడటం కాదు...వాస్తవాలు మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యేకి హితవు పలుకుతున్నారన్నారు. బండేపల్లిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు నేను అధికారుల ద్వారా ప్రయత్నం చేస్తుంటే కొట్టేస్తున్నామని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని అన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా, రెండేళ్లు మంత్రిగా వెలగబట్టి ఆ ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక్క చర్య తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేం నుడాకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటుంటే కోర్టుస్టేల ద్వారా అడ్డుతగుతున్నారన్నారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం, రైతులు, పేదల విషయంలో మోసాలకు పాల్పడితే వారిని ఆ దేవుడే చూసుకుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో మారం విక్రమ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పరిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు

సైదాపురం, మార్చి 19, ప్రభాతవార్త : సైదాపురం మండలంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం మండల పరిధిలోని చీకవోలు గ్రామంలో ఉన్న అటవీ ప్రాంతంలో కోడిపందాల స్థావరంపై ఎస్సై కాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.10,850 నగదు, మూడు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కాంతి కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు. మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసులు నరేష్, భాష, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

వింజమూరు, మార్చి 19, ప్రభాతవార్త : మండల కేంద్రానికి ఈనెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తున్న నేపధ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పర్యటించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయనున్న ప్రజా వేదిక ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజా వేదికకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలతో ప్రాంగణాన్ని యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పాతూరు చెరువు సుందరీకరణ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులతో పాటు చెరువు లోపల ఉన్న జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రజల భాగస్వామ్యంతో చేయించాలన్నారు. కొందరు దాతలు సహకరించాలని అలాగే కొందరు శ్రమదానం చేయాలని కొందరు పర్యవేక్షణ పనులను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ పనులను తక్షణమే పూర్తి చేయించాలని అధికారులకు , ప్రజా ప్రతినిధులకు సూచించారు. సుందరీకరణ పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ట్రాన్స్‌కో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హెలిప్యాడ్ ఏర్పాటు ప్రదేశాన్ని సందర్శించి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గంలో ప్రత్యేకంగా జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో మాట్లాడడంతో వింజమూరు కేంద్రంగా ఈ కార్యక్రమం జరిగితే ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలపడంతో వింజమూరులో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 28వ తేదీన ఉదయం 11గంటలకు ముఖ్యమంత్రి విచ్చేసి సాయంత్రం 4గంటల వరకు పలు కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈ ప్రాంతం తాను రెండు సార్లు పర్యటించడం జరిగిందని, ముఖ్యంగా 10 నుండి 15 సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉందని గుర్తించడం జరిగిందన్నారు. గతంలో పాతూరు చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా మారుస్తూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, ఆ ప్రతిపాదన పరిశీలన అనంతరం జీవో జారీ చేసిందని ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో పనులు జరగాల్సి ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి 287 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు జంగిల్ క్లియరెన్స్ జరిగినట్లయితే పరిష్కారమవుతుందన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా సమ్మర్ స్టోరేజ్‌కి మీరు తెప్పించే బాధ్యతను అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనిని సత్వరమే పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ విషయం స్థానిక ప్రజల అభిప్రాయాలతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానన్నారు. ప్రతి కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలను ఛాలెంజ్‌గా తీసుకొని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ప్రజా వేదిక మాట్లాడిన తర్వాత ఆర్డర్ కార్యక్రమాన్ని న్విహిస్తారన్నారు. ఈ ప్రాంత వాసులకు అన్ని కార్యాలయాలు అన్న క్యాంటీన్ అన్ని ఒకే ప్రాంతంలో ఉండడం వల్ల ఈ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి చెత్తచెదారాలు ఉండకూడదని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు తెలిపారు. పిసరాల పరిశుభ్రత ప్రజల యొక్క ఆరోగ్యానికి మూలమని ఆయన తెలిపారు. ఇక నుండి ఎక్కడా కూడా చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు తీసివేయించే బాధ్యతను చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి ట్రాన్స్‌కో ఎస్ఈ కే.రాఘవేంద్రన్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ నాయక్, ఈఈ ముజీద్ ఖాన్, టెక్నికల్ ఈఈ బాలచంద్ర, ద్వామా పీడీ గంగా భవాని, డీపీవో వసుమతి, ఆత్మకూరు ఆర్డీవో పావని, కావలి ఆర్డీవో ఎలీషా, ఉన్నతాధికారులు, తహసీల్దార్ ఎస్‌కే హమీద్, ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, ఎంపీపీ వనిపెంట హైమావతి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్

టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త : తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ అందరికి శుభాలు జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో గూడూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలుగు వారందరికీ ఇదే నూతన సంవత్సరాది అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నియోజకవర్గానికి కూడా అధిక నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి శ్రీనివాసులు, నెలబల్లి భాస్కర్ రెడ్డి, మట్టం శ్రావణి రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, రవీంద్ర రెడ్డి, సురేంద్ర, గుండాల లీలావతి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గూడూరు పట్టణంలోని శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానం, పోలేరమ్మ గుడి వద్ద ఉగాది సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

గూడూరులో వైభవంగా ఉగాది వేడుకలు

గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త : ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం, కన్యకపరమేశ్వరి, శ్రీ రాజా రాజేశ్వరి దేవస్థానం, శ్రీమహాలక్ష్మమ్మగుడి, తాలమ్మ గుడి, పోలేరమ్మ గుడి, నారాయ ణమ్మ గుడి, పలు దేవాలయాల్లో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడు కలు వైభవంగా జరిగాయి. అనంతరం పండితులు పంచాంగ శ్రవ ణం వినిపించారు. ఉగాది పచ్చడిని భక్తులకు పంచి పెట్టారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఉగాది సందర్భంగా దేవ స్థానాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు విరివిగా తరలివచ్చారు. అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా గూడూరు మండల పరిధిలోని పలు దేవాల యాల్లో ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త : కండలేరు డ్యామ్ వద్ద ఉన్న వాటర్ పంపింగ్ స్టేషన్ పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. ప్రస్తుతం ఈ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు పనులు జరుగుతుండటం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీని ప్రభావంతో గూడూరు పట్టణంలోని ప్రధాన నీటి నిల్వ ట్యాంకులు పూర్తి స్థాయిలో నింపబడలేదు. ఈ కారణం చేత శుక్రవారం ఉదయం పట్టణంలో నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. పట్టణ ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి మున్సిపల్ యంత్రాంగానికి సహకరించవల్సిందిగా కోరారు. మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉగాది సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

బిట్రగుంట మార్చి 19ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలు రాజా వీధిలోని ఈ షిరిడి సాయి బాబా మందిరంలో గురువారం తెలుగు నూతన సంవత్సర సందర్భంగా ఉగాదిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా స్వర్గీయ అమర చారి టబుల్ ట్రస్ట్ ట్రస్టీయులైన ప్రవా సఆంధ్రులు బచ్చు కృష్ణకుమార్, సంధ్యదంపతులు, వ్యవహరించారు. అనంతరంఅన్నదానం నిర్వహించారు.

"తిరుప్పావడ"రూపంలో భక్తులకు దర్శన మిచ్చిన శ్రీ వెంకటేశ్వరస్వామి

కలిగిరి, మార్చి19, ప్రభాతవార్త ; కలిగిరిలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వ రస్వామివారి ఆలయంలో గురు వారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలిగిరితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉగాది వేడుకలు ఘనంగా జరు పుకున్నారు . తోలి పండుగ ఉగాదిని పురస్కరించుకొని ప్రతి ఇంటి లోనూ నూతన బట్టలు ధరించి, కొత్తచుట్టాలతో అహ్లాదంగా జరుపుకున్నారు. కుటుంబాలు పండుగను ఆనందోత్సాలమధ్య జరుపుకున్నారు. ఉగాది పర్వదినం సంద ర్భంగా వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 5 గంటలనుండే భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతేగాక తెలుగు వారి తొలిపండుగ ఉగాది అని (యుగాదిఅనికూడా పిలుస్తారు)నాడు ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామిని భక్తులు తిరుప్పావడ (వడలు నిప్పట్లు, స్వీట్లు, పులిహోరాతో స్వామిని అలంకరించి భక్తులకు తిరుప్పావడ రూపంలో) దర్శన భాగ్యం కల్పించారు. అంతేగాక షడ్రుచులతోకూడిన పచ్చడిని ప్రసాదంగా అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చలివేంద్ర ఏర్పాటు చేసి ఉగాదినాడు వచ్చిన వారికి మజ్జిగ, పానకం వడపప్పు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవదేవుని దర్శనము అందుకున్నారు.

23 సంవత్సరాలుగా సామాజిక సేవలో..

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారి షిరిడీ సాయి మందిరం సమీపంలో గత 23 సంవత్సరాలుగా పచ్చిపాల శంకర్‌రెడ్డి సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దాహార్తుల కోసం మజ్జిగ చలివేంద్రంను ప్రతి సంవత్సరం ఉగాది రోజున క్రమం తప్పకుండా ప్రారంభి స్తున్నామని ట్రస్టు నిర్వాహకులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ,డాక్టర్ పచ్చి పాల రాధాకృ ష్ణారెడ్డి లు తెలిపారు. స్థానిక జాతీయ రహదారిలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా మజ్జిగ చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పచ్చిపాల విక్రమ్‌రెడ్డి సహకారంతో ఈ చలివేంద్రం కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే తమ ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి, శేఖర్‌స్వామి, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థాన ప్రాంగణంలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా మీనాక్షినృ త్యాలయం ఆధ్వర్యంలో భరతనాట్య కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా నృత్య కళాకారులు పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేసి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, నృత్యాలయ ఆర్ట్స్ అకాడమి దొంతం శెట్టి మీనాక్షి, తదితరులు ఉన్నారు.

వైభవంగా అన్నదానం

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఎద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరిరాజు హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, భక్తులు ఉన్నారు.

48వ డివిజన్ ఖతీజా మసీదులో ఇఫ్తార్ విందు..

నెల్లూరు , మార్చి19, ప్రభాతవార్త నెల్లూరు నగరం 48వ డివిజన్‌లోని ఖతీజా మసీదులో నిర్వహిం చిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా పాలొగ్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కు మార్ యాదవ్ ,వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఇంతియాజ్ తో కలిసి ముస్లిం సోదరులతో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మసీదులో సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం మోజాంలు, ఇమామ్‌లకు రంజాన్ తోఫాతో పాటు నూతన వస్త్రాలు మరియు రూ. 10 వేల నగదును అందజేశారు. మసీదు అభివృద్ధికి ముస్లింల సంక్షేమానికి మంత్రి చూపుతున్న చొరవపై ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రామిరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో భారీ అన్నదానం

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని గ్రామదేవత చింతాలమ్మ దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఆలయంలో పడుగుపాడు గ్రామానికి చెందిన రామిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, రామిరెడ్డి కృష్ణారెడ్డి, రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మస్తాన్ బాబా ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

వెంకటాచలం మార్చి 19 ప్రభాతవార్త : ప్రపంచంలోనే ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మస్తాన్ బాబా ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కసుమూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ ఇందులో కాకానికోవద్దని రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మస్తాన్ బాబును పూజించి ప్రత్యేక ప్రార్థన చేస్తుంటారు అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దర్గా అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశామని మహిళలకు మరుగుదొడ్లు స్థానపు గదులు సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. వర్క్ బోర్డు నిధులతో మస్తాన్ బాబా ఆశీస్సులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి మెండుగా ఉండాలని కాకాని ప్రార్థన చేసినట్లు వెల్లడించారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సుఖసంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాకానికి దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేసి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు ఎం వెంకట శేషయ్య, కసుమూర్ సర్పంచ్ శివకుమార్, నరసయ్య, హుస్సేన్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల మధ్య ఆజాం జన్మదిన వేడుకలు

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణలో స్థానిక కచేరిమిట్టల్లో ఉన్న బెస్ట్ హోమ్‌లో మీ కోసం సేవాసంస్థ అధ్యక్షులు ఎండి అజాం పుట్టినరోజు వేడుకలు విద్యార్థులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌కుమార్ రాయపాటి మాట్లాడుతూ సాయం చేయాలన్న తపన కలిగి పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసి మంచిగుణం కలిగిన ఆజామ్ బెస్ట్‌హోమ్ చిన్నారుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రమశిక్షణతో విద్యాను అభ్యసించి విలువలతో కూడిన జీవనం సాగించి సంస్థకు మంచిపేరు తేవాలని అజాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ డానియల్ బాబ్జి, ఎస్‌కె. బాష, ఆవుల మంద శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

విడవలూరు, మార్చి19 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వెలసియున్న సాయిబాబా మందిరంలో శ్రీ పరాభవ నామ ఉగాది సందర్భంగా గురువారం స్వామివారికి పాలాభిషేకం, పూలంగి సేవ, హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో స్వామివారిని సాయిరాం అంటూ పల్లకిలో ఊరేగించారు. భక్త భజన మండలి వారు భక్తి గీతాలు ఆలపించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయ కర్తలుగా ఇంటూరు మల్లికార్జున్, మల్లేశ్వరి మరియు పూండ్ల వెంకు రెడ్డి, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం కేతిరెడ్డి లక్ష్మీ మ్మరాజేశ్వరమ్మ వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ సేవకులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

ఉసగుంటపాలెం మసీదుకు ఇన్వర్టర్ అందజేత

– దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్

దగదర్తి, మార్చి 19, ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసంలో నెల్లూరు జిల్లా దూదేకుల సంఘం యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్(అగ్గి) ఆధ్వర్యంలో దగదర్తి మండలం ఉసగుంటపాలెం గ్రామ మసీద్‌కు ఇన్వర్టర్‌ను అందజేయడం జరిగింది. ఉసగుంటపాలెం గ్రామంలో దూదేకుల ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్టతో ఉపవాసములు, నమాజులు చేస్తూ ఉంటారు. వేసవి కాలంలో కరెంటు ప్రాబ్లెమ్ సమయంలో అజా చేయుటకు మైకు, లైట్స్, ఫ్యాన్స్ మసీదుకు దూదేకుల జిల్లా సంఘం తరుపున ఇన్వర్టర్ అందజేయడం జరిగింది. భవిష్యత్తులో దూదేకుల వారు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని నెల్లూరు జిల్లా కమిటీ తరుపున తెలియజేస్తూ మాకు ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న దూదేకుల సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియచేయుచున్నాము. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ షేక్ మస్తాన్ సాహెబ్, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్, ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్, దగదర్తి మండల అధ్యక్షుడు షేక్ ఖాజా, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా రసూల్, షేక్ రంతుల్లా, కొడవలూరు మండల అధ్యక్షులు షేక్ జిలాని, కొడవలూరు మండల యూత్ అధ్యక్షులు షేక్ లతీఫ్, రియాజ్, అబ్దుల్లా, ఇంతియాజ్ అహ్మద్, హనీఫ్, నజీర్, నాగూర్ భాషా, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు

వింజమూరు, మార్చి 19, ప్రభాతవార్త : పరాభవ నామ సంవ త్సర నూతన ఉగాది వేడుకలను గురువాం భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. ప్రజలు ఉద యాన్నే తలస్నానం ఆచరించి నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు చేరు కున్నారు. ఆలయాలలో ప్రత్యేక పూజ లు జరిపించి తమ కోర్కెలను స్వామి వారికి తెలియజేశారు. స్థానిక శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఉదయాన్నే చేరుకుని నందీశ్వరుని దర్శించి తమ కోర్కెను తెలియజేసుకున్నారు. పరమేశ్వరుని మనసారా పూజించి అర్చనలు చేయించుకున్నారు. నూతన సంవత్సరం ప్రజలందరికి శాంతి సౌఖ్యాలను అందజేయాలని పంచాంగ శ్రవణం జరిపించారు. కాయ కర్పూరం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. తిరుమలానగర్లో వేంచేసియున్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. నల్లగొండలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం స్థానిక శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలలో ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం చేసుకొని పునీతులయ్యారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన సొసైటీ చైర్మన్

వింజమూరు, మార్చి 19, ప్రభాతవార్త : ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 28న వింజమూరు మండలంలో పర్యటించనున్న నేప థ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాని స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కలెక్టర్‌ను కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని జరుగుతున్న ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, ఇతర కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్య మంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అవసమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలసిన కావలి నూతన ఆర్డీఓ

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎలీషా గురువారం స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు

కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త : కోవూరు మండలంలో వెలసి ఉన్న పోలేరమ్మ దేవస్థానంలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా అన్ని దేవస్థానాల్లో అమ్మవారికి సద్ది పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు దేవస్థానాల్లో అన్నదాన కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని పూజలు చేపట్టారు. స్థానిక రాములవారి వీధి సమీపంలో ఉన్న పోలేరమ్మ తల్లికి గురువారం కుంభ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెరుమాళ్ల వెంకటేశ్వర్లు-వర్ధనమ్మ దంపతులు వ్యవహరించారు.

రోహిత్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై కేసు నమోదు చేయాలివిడవలూరు పోలీస్ స్టేషన్ ఎదుట దళిత సంఘాలు ఆందోళన కుల దూషణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విడవలూరు, మార్చి19 ప్రభాతవార్త: ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని దళిత యువకుడిపై ఫోక్సో కేసు, వేధింపులుఖికాక, తనంతటతానే ఆత్మహత్య చేసుకునే విధంగా దుర్భాషలాడుతూ, కులం పేరుతో మనస్థాపానికి గురై మాటలు ఆత్మహత్యాయత్నానికి ఆ యువకుడు పాల్పడి, ఈరోజు మృత్యువుతో పోరాడుతున్న సంఘటన విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా దళిత సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రఫీ పై సరైన కేసు నమోదు చేయలేదు, యువతి తండ్రి పై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేయాలని నిరస నలు చేపట్టారు. దళిత సంఘనాయకులు ఎల్లుసాల్మన్ రాజు, నవీన్, ప్రసాద్‌లు మాట్లాడుతూ దళిత కులానికి చెందిన పట్టపు రోహిత్ పై జరిగిన కులదూషణ, అసభ్యకరమైన పదజాలం, ఈరోజు ఆ యువ కుడు ప్రాణాల మీదకు ఒడికట్టారు. సాయం చేయమని కోరితే దళితులమని చిన్నచూపు చూస్తారా. ఇంతటి పాపానికి వడికట్టిన రఫీని యువతి తండ్రిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నా బిడ్డకు న్యాయం చేయండి: రోహిత్ తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ఎదుట తన బిడ్డకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని రోహిత్ తల్లి ప్రశాంతి కన్నీటితో బోరుమని విలపించింది. విషయం తెలుసుకున్న రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్కు చేరుకోవడంతో రోహిత్ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ బిడ్డ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని తమ బిడ్డను జైలు పాలు చేశారు. కాక, ప్రాణాలు తీసుకునే విధంగా మాట్లాడడం జరిగింది సార్. తమ బిడ్డకు మీరే న్యాయం చేయాలని డీఎస్పీ ని వేడుకున్నారు. స్పందించిన డి.ఎస్.పి ఈ సమస్య, కేసు పై దర్యాప్తు చేస్తున్నామని తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు.

రోహిత్ కు న్యాయం జరగాలి : పరిసర ప్రాంతాల నుండి వచ్చిన దళిత సంఘాలు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనలు చేపట్టి, బాధితుడికి న్యాయం జరగకపోతే జిల్లా అధికారులను సంప్రదించి న్యాయం జరిగే వరకు పోరాడుతామని డిమాండ్ చేశారు. పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలి: ముదివర్తి గ్రామానికి చెందిన రఫీని టిడిపి పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామస్తులు కోరారు. దళిత సంఘ నాయకులు మాలాద్రి, మహిళా నాయకురాలు అరుణమ్మ, అమృత్, పట్టపు రంజిత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్‌నేషనల్ స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామం వద్ద ఆర్ఎస్ఎఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ శ్రీరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఇంద్రగంటి మూర్తి, మండల జడ్పిటిసి జంపాని రాఘవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజా భివృద్ధిలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి తన బాధ్యతను గుర్తుంచుకొని మెలగాలని తెలిపారు. ఇంటర్‌నేషనల్ స్కూల్ విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తుందని తెలిపారు. బాగా చదువుకొని రాణిస్తున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి చలివేంద్రం ప్రారంభం

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్తాపక అధ్యక్షులు పి. ఖాధర్ బాషా ఆధ్వర్యంలో స్థానిక తుమ్మలపెంట రోడ్డులోని మున్సిపల్ పాఠశాల వద్ద చల్లని మంచినీటి చలివే ంద్రాన్ని స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్‌కె. బాష గౌరవ అతిథిగా హాజరై గురువారం ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాదర్ బాషా ఎన్నో సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద బడగు బలహీన వర్గాల వారిక

శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో

ఉగాది వేడుకలు, చలివేంద్రం ఏర్పాటు

బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపాళెంలోని ముంబాయి రహదారిలో శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారి సన్నిధిలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు పెద్దఎత్తున ఉగాది పచ్చిడి పంచి పెట్టారు. ఈకార్యక్రమాలు ఆలయ చైర్మన్ ఇనుగూరు సుబ్బారావు,కమీటి సభ్యుల నేతృత్వంలో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. వేసవి ని పురస్కరించుకొని చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కుడుముల విజయకృష్ణా, కమీటి మెంబర్లు గాదంశెట్టి శ్రీనివాసులు, ప్రసాద్, మహేష్, సమరసతా సేవ కమీటి అధ్యక్షులు శ్రీనివాసులు, అడ్వికేట్ శ్యామ్ సుందర్, కృష్ణం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ పోలేరమ్మ క్షేత్రంలో ఉగాది వేడుకలు

స్వామి వారి సేవలో పుటా సుబ్రమణ్యంనాయుడు దంపతులు

బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపాళెంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ ,పోలేరమ్మ క్షేత్రంలో కుమారస్వామి నేతృతంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లను జొన్న వాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులు దర్శించుకున్నారు. వేకోజామున 5 గంటల నుండి అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. చలివేంద్ర సెంటర్ నుండి రిజర్వాయర్ వరకు 108 కలశాలతో శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ ,పోలేరమ్మ,గంగమ్మ తల్లులు రధంపై తప్పెట్లు, వాయిద్యాలతో కోలాటాలతో బయలుదేరి రిజర్వాయర్ వద్దకు చేరుకున్నాయి. అనంతరం శ్రీ కనకదుర్గమ్మ, పోలేరమ్మ,గంగమ్మలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మల్ని దర్శించుకొని తరించారు.

రాష్ట్రంలోని ముస్లింలకు జలీల్‌అహ్మద్ ఆదర్శం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

కోట, మార్చి 19 ప్రభాతవార్త పేద ముస్లింలను ఆదుకోవడంలో కోటకు చెందిన జలీల్ అహ్మద్ ఆదర్శంగా నిలుస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి కోటలోని ఎనకెబి ప్రాంగణంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు గ్రీన్ ఫౌండేషన్ ఛైర్మన్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో తోఫా పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సున్న మంచి మనిషి జలీల్ అహ్మద్ అని పేర్కొన్నారు. జలీల్ అహ్మద్‌కు అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల మసీదులో పనిచేసే మౌజన్‌లకు సీఎం చంద్రబాబు నాయుడు జీతా లు చెల్లించారని తెలిపారు. మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. అనంతరం తెలు గుదేశం పార్టీ నాయకులు జలీల్ అహ్మద్ మాట్లాడుతూ తన స్నేహితుడు షాజహాన్, తాను కలిసి 2003లో గ్రీన్ ఫౌండేషన్ స్థాపించి నాటి నుంచి నేటి వరకు పేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా జకాత్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పలగాటి భాస్కర్‌రెడ్డి, నెల్లూరు మోహన్‌రెడ్డి, మధుయాదవ్, తీగల సురేష్‌బాబు, కోటేశ్వరరెడ్డి, షంషుద్దిన్, సురేష్, చాపల శ్రీనివాసులు, సుహాసిని, పోలమ్మ, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి: ఎమ్మెల్యే

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : అమ్మలు గన్న అమ్మ శ్రీ గంగమ్మ తల్లి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. సానతనిక లత ధియోటర్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ గంగాభవాని అమ్మవారి తిరుణాళ్ళ మహోత్సవంలో భాగంగా గురువారం పాతూరు శివాలయం నుంచి గంగమ్మ గుడి వరకు మహిళలు 901 కలశపు బిందెలు చేపట్టి నిర్వహించిన జలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లికి జలాభిషేకం చేసిన మహిళలకు ఉగాధి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది గంగమ్మ తల్లికి ఉగాదికి జలాభిషేకం చేయడం సాంప్రదాయంగా వస్తాందన్నారు. ఈ గంగమ్మ తల్లి చల్లని చూపుతో నియోజకవర్గం అంతా సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. గంగాదేవి ఆలయానికి త్వరలో శంకుస్థాపన చేసి వచ్చే ఉగాది నాటికి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దేవరాల సుబ్రమణ్యం, నాయకులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవన, బీద గిరిధర్, జెనిగర్ల మహేంద్రయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అదృశ్యమై శవమై తేలిన విద్యార్థి మణికంఠ

సైదాపురం, మార్చి 19, ప్రభాతవార్త మండల పరిధిలోని చాగణం గ్రామానికి చెందిన బంకాపురి సుబ్బయ్య కుమారుడైన మణికంఠ(20) మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయి అదృశ్యమై గురువారం శవమై తేలాడు. ఎస్సై కాంతి కుమార్ వివరాల మేరకు.. ఇంట్లో నుంచి మంగళవారం రాత్రి అదృశ్యమైన మణికంఠను దక్కిలి మండలంలోని నరసనాయుడుపల్లి గ్రామ సమీపంలో ఉన్నతెలుగుగంగ కాలువలో మృతదేహాన్ని గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మృతి చెందిన మణికంఠను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియాఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జలీల్‌ఆహ్మద్ సారధ్యంలో

పరుగులు తీస్తున్న కోట అభివృద్ధి

అభివృద్ధి,సంక్షేమమే ఆయన లక్ష్యం

కోట,మార్చి 19 ప్రభాతవార్త 2009లో అడుగు పెట్టిన జలీల్‌ఆహ్మద్ రాజకీయ ప్రస్థానం నేటికి అదేఉత్సాహంతో తనదైన ప్రత్యేక శైలీలో అప్రతిహతంగా కొనసాగుతుంది. కులం,మతం, వర్గం, ప్రాంతం వంటి భేద భావాలకు తావులేకుండా ఆయన తన రాజకీయ ప్రయాణం కొనసాగిస్తున్నారు. పదవుల కంటే ప్రజా శ్రేయస్సే పరమావధిగా భావించి ఆయన గత 15ఏళ్లుగా ప్రజల వెన్నంటే ఉంటూ విశ్వసనీ యమైన నాయకుడిగా గుర్తింపు పొందారు.కోటలో సిమెంట్ రోడ్లు కోట్లాది రూపాయాలతో సిమెంట్ రోడ్లు వేయించి ఆయా ప్రాంతాల ప్రజల కష్టాలు తీర్చారు. శ్రీలక్ష్మీమ్మ గిరిజన కాలనీలో శ్యామ్ సుందరపురంలో రవినగర్‌లో 10 లక్షలతో సిమెంట్ రోడ్లు పూర్తి చేశారు.హరిజన వాడలో రూ 15లక్షలతో సిసిరోడ్లు, రవినగర్‌లో మరో 12లక్షలతో సిసిరోడ్లు పూర్తి చేశారు.

గురుకులం రోడ్డుకు 40ఏళ్ల తరవాత ఫలించిన కల : 1986లో అనాటి సీఎం ఎన్టీఆర్ కోటలో ఎస్సీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు, కానీ రోడ్డు వసతి మరిచారు. ఏన్నో సంవత్సరాలగా అక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులకు రోడ్డు విషయమై విన్నవించిన ఏలాంటి ప్రయోజనం కనబడలేదు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆ రోడ్డును నడవలేక ఏంతో ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జలీల్ ఆహ్మద్ ప్రత్యేక చోరవ తీసుకుని ఎమ్మెల్యే సునిల్ కుమార్ సహకారంతో అక్కడ తారు రోడ్డు వేయించారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు జలీల్ ఆహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైనేజి నిర్మాణం : రవినగర్, ఎన్‌సిఆర్ నగర్‌ల్లో మురికి నీళ్లు రోడ్లుపైనే ప్రవహించేయి. ఈక్రమంలో రూ30లక్షల వ్యయంతో ఆయా ప్రాంతాల్లో డ్రైనేజి కాలువలు నిర్మించి మురికి నీళ్లు డ్రేనీజి కాలువల్లోను పోయ్యేటట్లు చేశారు.

డైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారంకు చర్యలు : కోటలో ఏన్నో ఏళ్లగా సరైన డ్రైనీజి వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికినీరు నిలిచిపోవడం వలన ఆరోగ్య సమస్యలకు స్వస్తి పలకడానికి ఒక ప్రత్యేక డ్రైనీజి వ్యవస్థనుఏర్పాటు చేయనున్నట్లు జలీల్ ఆహ్మద్ పేర్కొన్నారు.ఆమేరకు విద్యాశాఖమంత్రికి కూడా ఓ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

పాడి రైతులకు ఆపదలో ఉన్న వారికి కొండంత అండ: ప్రభుత్వం పేద పాడి రైతుల కొసం గోకులం షెడ్లను మంజూరు చేసినప్పటికీ ఆర్ధిక, స్తోమత లేక వాటిని నిర్మించుకోలేక ఏంతో మంది నిస్సహయ స్థితిలో ఉండిపోయారు, వారికి నేనేనాన్నంటూ రైతులకు భరోసా కల్పించి వారి జీవనోపాధిని కాపా డారు. అలా కోటలో ఏనిమిది గోకులం షెడ్లను జలీల్ ఆహ్మద్ తన సొంత నిధులతో నిర్మించి రైతులకు ఇచ్చారు. ప్రభుత్వ ఫలాలు పేదలకు అందేలా తన వంతు సహకారాన్ని అందించి రైతు పక్షపాతిగా నిలిచారు.

కరోనా కష్టకాలంలో ప్రాణదాతగా : దేశ వ్యాప్తంగా కరోనా మహామ్మారి భయం గుప్పిట్లో ఉన్న సమయంలో ప్రాణవాయువు (ఆక్సిజన్) అందక ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం జలీల్ ఆహ్మద్ స్పందించిన తీరు ప్రశంసనీయం. తన సొంత నిధులతో 15 లక్షల రూపాయాలను వెచ్చించి ఆక్సిజన్ సిలిండర్లను కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందజేసి వందలాది మంది ప్రాణాలను కాపాడంలో కీలక పాత్ర పోషించారు. సంక్షోభ సమయంలో మానవత్వాన్ని చాటుకుని అందరికి ఆదర్శంగా నిలిచారు.

ప్రకృతి విపత్తుల్లో ముదుండి సాయం: ప్రకృతి వైపరీత్యాలు సంభవినప్పుడు బాధితులను ఆదుకొవడంలో జలీల్ ఆహ్మద్ ఎప్పుడూ ముందే ఉంటారు. చెన్నై,కర్నూల్‌ల్లో వంటి ప్రాంతాల్లో వరదలు వచ్చినప్పుడు నిరాశ్రయులైన ప్రజలకు తనసొంత నిదులతో సాయంఅందించారు. బాధితులకు అత్యవసరమైన ఆహార పదర్థాలను పంపిణి చేసి వారి ఆకలి తీర్చారు.

మైనార్టీ రంగంలో సేవ 20ఏళ్లగా రంజాన్ తోఫా : గత రెండు దశాబ్దాలుగా రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సొదరులకు రంజాన్ తోఫోను అందిస్తూ వారి ముఖాల్లో చిరునవ్వులు నింపుతున్నారు.కోట,వాకాడు, చిట్టమూరు మండ లాల్లోని వందలాది మందికి తోఫాను శాసన సభ్యులు సునిల్ కుమార్ చేతుల మీదగా పంపిణీ జరుగుతుంది.

సేవ కార్యక్రమాల్లో అగ్రగామి: సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు స్పందిచడం ఆపదలో ఉన్న వారిని ఆదుకొవడం తన బాధ్యతగా భావించే వ్యక్తి జలీల్ ఆహ్మద్ , తన వ్యాపార మిత్రలు,స్నేహితుల సహకారంతో ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలిస్తున్నాయి.

సీఎం రిలీఫ్‌పండ్ : పేదలకు ఆరోగ్య భరోసా అనారోగ్యంతో భాదపడుతున్న ఏంతో మంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వర ప్రసాదంగా మారింది. స్థానిక శాసనసభ్యులు సునిల్‌కుమార్ సహకారంతో ఏంతో మంది భాదితులకు ఆర్ధిక సాయం అందేలా చేసి ఆపదకాలంలో ప్రతి వాడికి కొండంత అండగా నిలిచారు.

ఉర్దూ పాఠశాలలు పునరుద్ధరణ: గత ప్రభుత్వ హయాంలో కోట,వాకాడు,ల్లో ఉన్న రెండు ఉర్దూ పాఠశాలలను రద్దు చేశారు.ఈ సమస్యను జలీల్ ఆహ్మద్ విద్యాశాఖమంత్రి దృష్టికి తీసుకుని పోయి సమస్యలను విన్నవించి తక్షణమే స్పందించేలా చేయడంలో తిరిగి కోట,వాకాడుల్లో ఉర్దూ పాఠశాలుపునరుద్ధరించడంజరిగింది. ఇదిమైనార్టి విద్యార్థుల భవిష్యత్తుకు పెద్ద ఊరటనిచ్చింది.

గిరిజనల విద్యార్థుల కోరకు పోరాటం : నూతన విద్యావిధానం పేరుతో కోట నార్త్‌గిరిజన కాలనీలో ప్రాధమిక పాఠశాలను రద్దు చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే సహకారంతో కలెక్టర్ దృష్టికి తీపుకేళ్లి ఆ పాఠశాల ఎక్కడికి తరలిపోకుండా అక్కడే కొన సాగేలాఉత్తర్వులు సాధించారు. గిరిజనల విద్యార్థులు తమ నివాసానికి దగ్గరలోనే చదువుకునే అవకాశం లభిచింది.

లోవోల్టేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం: శ్రీలక్ష్మమ్మ గిరిజనకాలనీ, శ్యామ్‌సుందరపురం, రవినగర్‌ల్లో లో వోల్టేజి కారణంగా తరుచూగా విద్యుత్ అంతరాయం కలుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించి ధిశగా అదికారులతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయిస్తున్నట్ల జలీల్ ఆహ్మద్ చెప్పారు. ఇప్పటికే ఆపనులను ప్రారంభిచడం జరిగిందన్నారు.శిధిలా వ్యవస్థకు చేరుకున్న పాత స్తంబాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంబాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు.

నాలుగు క్లస్టర్లగా ఏర్పాట్లు: కోట ప్రాంత అబివృద్ధి, సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా పలు కీలక నిర్ణయాలును ప్రభుత్వం తీసుకుంటన్నట్ల వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలుతో అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను వారి వద్దకే వేళ్లి పరిష్కరించడమే లక్ష్యంగా ఈ క్లస్టర్ విధానమని పేర్కొన్నారు

మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం: శ్రీలక్ష్మమ్మ గిరిజనకాలనీ, శ్యామ్‌సుందరపురలో తాగునీటి సమస్య ఏర్పడుతందని ఈసమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకుఆదిశగా చర్యలు తీసుకొవడం జరుగుతందన్నారు.ఆయా ప్రాంతాల్లో ఓవర్ హ్యెడ్‌ట్యాంకలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఆమేరకు ఎమ్మెల్యే ద్వార మంత్రి లోకేష్‌బాబుకు కూడా విన్నవించడం జరిగిరిందని జలీల్ ఆహ్మద్ చెప్పారు.

మసీదు ఆధునికరణ: కోటలోని గాంధో బోమ్మ సెంటర్‌లో ఉన్న మసీదు శిధిలావ్యవస్థకు చేరుకొవడంతో దానిని తొలగించి అక్కడే నూతనంగా మసీదు నిర్మాణం 40 లక్షల రూపాయాలతో అందరి సహకారంతో పూర్తి చేయడం జరిగిందని జలీల్ ఆహ్మద్ వివరించారు. ఇప్పుడు అక్కడ ప్రతి శుక్రవారంఅన్నదానం కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు.

టీమ్ వర్కుతోనే సాధ్యం: భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశాన్ని మిత్రులు, వ్యాపారులు సహకారంతోనే ఆపదలో ఉన్న వారిని ఆదుకొవడంలో నిజమైన తృప్తి మిగులుతుందన్నారు.తన స్నేహితులు, విదేశాల్లో ఉన్నారని వారు కూడా కొంత సహకారం అందిస్తున్నారని వివరించారు.

పక్కాగృహాలు. తాగునీరు, సిమెంట్లు రోడ్లు: పంచాయతీ పపరిధిలోని పూరిళ్ల అనేది కనబడకూడదని, అర్హత ఉన్నప్రతి ఒక్కరికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే తన ప్రధాన అజెండాని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడం తన లక్ష్యమన్నారు. కోట పట్టణంను రానున్న రోజుల్లో స్మార్ట్ సిటిగా తయారు చేస్తామన్నారు. ఇందుకు తనకు శాసన సభ్యులు సునిల్ కుమార్ ,మంత్రి లోకేష్‌బాబు సహకారంతో ఇవన్నీ పూర్తి చేయడం జరుగుతుందని జలీల్‌ఆహ్మద్ స్పష్టం చేశారు.

అధికారులకు ధన్యవాదాలు : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు అధికార యాంత్రాగం పూర్తిగా సహకారం అందిస్తుందని జలీల్ ఆహ్మద్ చెప్పారు. ఈ సందర్భంగా వారికి జలీల్‌ఆహ్మద్ ధన్యవాదాలు తెలిపారు.

ముత్యాల చీర అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

చిల్లకూరు, మార్చి 19, ప్రభాతవార్త మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ముత్యాలమ్మ అమ్మవారు గురువారం పరాభావ నామ తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా ముత్యాలమ్మకు ప్రత్యేకంగా ముత్యాల చీర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాన్ని ప్రత్యేక పూలతో సుందరీకారంగా తీర్చిదిద్దడం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఉదయం నుండి కొత్త సంవత్సరం ప్రారంభం కావడంతో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరధరామి రెడ్డి, ఈఓ కే. నవీన్ కుమార్, కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చలో జువ్వలదిన్నె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి, మార్చి 19 ప్రభాతవార్త : జువ్వలదిన్నె షిఫింగ్ హార్బర్ భూములను సాగర్ డీపెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు ఇవ్వడం అన్యాయమని అక్కడ జరిగే వాస్తవాలను మత్స్యకారులకు ప్రజలకు తెలియజేసేందుకు నేడు చలో జువ్వలదిన్నె కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు మత్స్యకారు నేతలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకార జీవితాల్లో వెలుగు నింపేందుకు వారి వలసలను అరికట్టేందుకు బోగోలు మండలం జువ్వలదిన్నె వర్ధ షిఫింగ్ హార్బర్‌ను వైసిపి అధినేత మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. సాగర్ డిపెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు మేము వ్యతిరేకం కాదని వారికి ఎన్ని ఎకరాలైన కేటాయించవచ్చు అని హార్బర్‌కు కేటాయించిన భూములను కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఈసి మెంబర్ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రడెడ్డి, వైకాపా ముఖ్యనాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ మండల అధ్యక్షులు వాయిల తిరుపతి, ఎంపిటిసిలు గంగనగారి యాదగిరి, ప్రళయకావేరి శ్రీను, జువ్వలదిన్నె సర్పంచ్ గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు

నెల్లూరు ఆలయాల్లో మంత్రి నారాయణ సతీమణి రమాదేవి

నెల్లూరు, మార్చి 19, ప్రభాతవార్త -వైద్యం తెలుగువారి నూతన సంవత్సరం పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని నెల్లూరు నగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి గురువారం నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించి, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని గురువారం నగరంలోని పలు డివిజన్లలో ఆమె విస్తృతంగా పర్యటించి, వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకి పసుపు కుంకుమ సారెను సమర్పించారు. డివిజన్ 3లోని మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం నుండి ప్రారంభించి, తడికల బజార్‌లోని మాతా పరమేశ్వరి ఆలయం, ఎఫ్‌సీఐ కాలనీలోని సాయిబాబా గుడి వరకు పలు చోట్ల స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి డివిజన్‌లోనూ విచ్చేసిన ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు అత్యంత ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాది పచ్చడిలాగే జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించి ధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తల్పగిరి రంగనాధుని సాక్షిగా ప్రతి ఇంట్లో సుఖ శాంతులు నిండాలని ఆకాంక్షిస్తూ, మహిళా సాధికారితకు తమ కుటుంబం ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని, అందరూ కలిసికట్టుగా నెల్లూరు జెండాను రాష్ట్రం గర్వపడేలా ఎగురవేద్దామని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది పురష్కారాన్ని అందుకొన్న జాహ్నవి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 19, ప్రభాతవార్త: జిల్లా సాంస్కృతిక మండలి వారి ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సంబరాల్లో భాగంగా కావలికి చెందిన ప్రముఖ నాట్యగు రువు జిబిఎస్ జాహ్నవి కూచిపూడి నాట్యంలో విశిష్ట సేవలను అందించిన సందర్భంగా జిల్లా కలె క్టర్ హిమాన్షుశుక్లా చేతుల మీదుగా మెమెంటోను అందుకొని దుశ్యాలవాలు, పూలమలలతో ఘనంగా సత్కరించి ఉగాది పురష్కారాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆమెను పలువురు అభినందించడం జరిగింది.